తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



## ఓంకార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**పెన్ పహాడ్ అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ఓంకార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన 14వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఓంకార్ బడుగు బలహీన వర్గాలు గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ నాయకులు ఏపూరి సోమన్న, రాములు, ఏం సత్యం, సైదులు, రాంరెడ్డి, నాగయ్య, తిరుపతమ్మ, వీరమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## సురేష్‌కి ఉత్తమ వీడియో గ్రాఫర్ అవార్డు

**సూర్యాపేట అక్టోబర్ 28 ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన వీ6 రిపోర్టర్ గునుగంటి సురేష్‌కి ఉత్తమ వీడియో గ్రాఫర్ అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర స్థాయి బతుకమ్మ సంబరాలను సుమారు 2వేల మంది తీసిన వీడియోగ్రఫీ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి హైదరాబాద్ రవీంద్ర భారతిలో గురువారం విశ్వ సాహితీ ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. ఈ సందర్భంగా సూర్యాపేటకు చెందిన వి6 రిపోర్టర్ గునుగంటి సురేష్ కు బెస్ట్ కన్స లేషన్, ఉత్తమ అవార్డు లభించగా అయనను శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం, కృష్ణమోహన్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, పద్మశ్రీ పద్మజా రెడ్డి, ఇసాంక్ తదితరులు ఘనంగా సన్మానించి షీల్డ్ ని అందించారు. ఈ సందర్భంగా సురేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

**కోదాడ రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30వ తేదీన పాదయాత్ర జడ్చర్ల నుండి షాద్‌నగర్ వరకు జరగనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ చేపట్టబోవు పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని, రానున్న రోజుల్లో కేం ద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొను కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కోటిరెడ్డి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, గంధం యాదగిరి, వెంకటరెడ్డి, కాంపాటి శ్రీను, రజనీకాంత్, శోభన్, దావల్ పాల్గొన్నారు.



## కిట్స్‌లో టాస్క్ తరగతులు ప్రారంభం

**కోదాడ రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవా రం నుండి రెండు రోజుల పాటు టాస్క్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు టాస్క్ ట్రెయినర్ భాస్కర్ తెలిపారు. సిఎస్‌సి, ఈఈఈ విభాగాల విద్యార్థినిలకు ఆప్టిట్యూట్, రీజనింగ్ మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ మాట్లాడుతూ టాస్క్ తరగతులు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందుటకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపా ల్ డాక్టర్ విజయ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నాగార్జునరావు, టాస్క్ కోఆర్డినేటర్ ప్రవంతి, వివిధ విభాగాధి. పతులు నరేష్‌రెడ్డి, ఎజాజ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## మండల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

**అనంతగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త** మండల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఐక్యంగా కృషి చేయాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశా నికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో కోదాడ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో అధికారులు అలసత్వం వహించరాదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులందరికీ అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు సమావేశంలో నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, జడ్పీటీసి కొణతం ఉమ శ్రీనివాస్‌రెడ్డి, ఇంచార్జి ఎంపిడివో తుమ్మల నాగేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లకై స్పెషల్ డ్రైవ్

**మునగాల, అక్టోబర్ 28 ప్రభాతవార్త** సార్వత్రిక విద్యా విధానంలో ఓపెన్ స్కూల్ 2022-23 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లకై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు డి. సీతారామరాజు తెలిపారు. నవంబర్ 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు అడ్మిషన్లు చేసుకోవచ్చున్నారు. పదవ తరగతిలో అడ్మిషన్ ఫీజు ఓసిలకు రూ. 1400, ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యాసకులకు రూ. 1000, అపరాధ రుసుము రూ. 100, ప్రాసె క్టస్ ఫీజు రూ. 150 చెల్లించి అడ్మిషన్‌లు పొందాలన్నారు. అదే విధంగా ఓపెన్ ఇంటర్‌లో ఓసిలు రూ. 1500, ఎస్సీ, ఎస్టీ, బిసిలు రూ. 1200, అపరాధ రుసుము రూ. 200 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇదే చివరి అవకాశమని ఆయన తెలిపారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

**కోదాడ టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తమ్మరలో గల శ్రీ అభయాంజనేయస్వామి సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ ప్రాంగణంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవగ్రహ పూజ, శివలింగానికి జలాభిషేకం, హనుమంతుడికి సింధూర పంచామృత అభిషేకాలు కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం, శాంతి మంత్ర పఠనం, భజన కార్యక్రమాలు జరిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నాగుల చవితి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంతో మంది ప్రసిద్ధిగాంచిన తమ్మర దేవాలయం పుట్ట వద్ద ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నందున ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలన్నారు.

## 30న పిడిఎస్‌యు ఆహ్వాన సంఘ సమావేశం

**కోదాడ టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త** విద్యారంగంలో బలమైన విప్లవ విద్యార్థి సంఘంగా ఎదిగి నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న పిడిఎస్‌యు జిల్లా 22వ మహాసభలను కోదాడ పట్టనంలో నవంబర్ 16, 7 తేదీలలో నిర్వహించుకోబోతున్న సందర్భంగా పిడిఎస్‌యు పూర్వ విద్యార్థులు, మేధావులతో కలిసి ఈ నెల 3న ఎంఎస్ కళాశాలలో ఆహ్వాన సంఘ సమావేశం జరుగుతుందని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చందర్‌రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతూ అమరవీరుల సాధన కోసం కృషి చేస్తూ అనేక సమస్యలపై పోరాడి విజయాలు సాధించిన పిడిఎస్‌యు నేడు 22వ జిల్లా మహాసభలు జరుపుకుంటుందన్నారు. ఆహ్వాన సంఘ సమావేశానికి పూర్వ విద్యార్థులు, మేధావులు, ప్రగతిశీల శక్తులు పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కిసాన్ క్రెడిట్ కార్డుతో పాడి రైతులకు మేలు

**కోదాడ రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త** కిసాన్ క్రెడిట్ కార్డులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ డి. శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం మండలంలోని తమ్మర గ్రామంలో కిసాన్ క్రెడిట్ కార్డులపై రైతులకు సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. భూమి ఉండి 18-70 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులందరికీ ఏదైనా ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులను సంప్రదించి కార్డులను పొందవచ్చన్నారు. పాడి రైతులు, గొర్రెల కాపరులు, మత్స్యకారులు కిసాన్ క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ. 1.60 లక్షల వరకు రుణాలు మంజూరు అవుతాయన్నారు. వాటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. జిల్లా పశు వైద్యాధికారి మాట్లాడుతూ పాడిపెంపకందారులు పాడి నిర్వహణ ఖర్చులు తదితర అవసరాలకు కిసాన్ క్రెడిట్ కార్డు ఉపయోగపడుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మర ఫీల్డ్ ఆఫీసర్, మండల పశువైద్యాధికారి నాగేంద్రబాబు, వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, బత్తినేని హనుమంతరావు, సిబ్బంది ఖాన్, జెవివో, రైతులు గురవయ్య, వెంకటయ్య, వేముల గోపయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కోదండరామస్వామి కళ్యాణానికి విరాళం అందజేత

**మునగాల, అక్టోబర్ 28 ప్రభాతవార్త** మండల పరిధిలోని నర్సింహాపురంలోని కోదండరామస్వామి కళ్యాణం నవంబర్ 11వ తేదీన జరగనున్నందున తన వంతుగా ఆకుపాముల గ్రామానికి చెందిన ఆసిఫ్‌నగర్ సీఐ చెరువుపల్లి శ్రీనివాస్ రూ. 25 వేలను దేవాలయ చైర్మన్ బొమ్మ అంజయ్యకు తన మిత్రులు పోలంపల్లి వెంకట్రామయ్య, పోలంపల్లి వెంకటేశ్వర్లు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణానికి ఇదే విధంగా దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. విరాళం అందించిన దాతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల ఎంపిటిసి చింతల శ్రీనివాస్, కారంగుల సైదులు, అల్లి చిన్న రామయ్య, వేమూరి సత్యనారాయచణ, బొమ్మ పెద్ద వెంకన్న, బారి లక్ష్మయ్య, చెరువుపల్లి లింగయ్య, కేశబోయిన వెంకన్న, పుల్లూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు వెంటనే విడుదల చేయాలి

**సర్పంచ్ గట్టు నరసింహారావు**

**నాగారం అక్టోబర్ 28 ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఫణిగిరి గ్రామ సర్పంచ్ గట్టు నరసింహారావు అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గత ఆరు నెలలు గా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని అన్నారు. దీని ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయినయని గ్రామపంచాయతీ సిబ్బంది కి వేతనాలు ఇవ్వలేకపోతున్నామని అదేవిధంగా గ్రామపంచాయతీ కరెంటు బిల్లులు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శాశ్వత పద్ధతిలో స్వీపర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉప సర్పంచ్ ఎర్ర నరేష్ వార్డ్ మెంబర్లు కల్లేట్లపల్లి రమేష్ బెల్లంకొండ శారద తదితరులు ఉన్నారు.



## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం

**పాలకవీడు, అక్టోబర్ 28 ప్రభాతవార్త** మండలంలోని యల్లాపురంలో గతంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందుతుండడం పట్ల ఆ గ్రామ రైతులు శుక్రవారం ఆన ందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యల్లాపురం గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ఆదిత్య కంపెనీ సీడ్స్ ద్వారా పంట సాగు చేశామని తెలిపారు. ఆ సాగు చేసిన పంటలో 54 ఎకరాల్లో పంట నష్టపోయామని తెలిపారు. నష్టపోయిన రైతులకు కోర్టు ద్వారా సదరు కంపెనీ రైతులకు ఎకరానికి రూ. 24 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. కోర్టు ద్వారా రైతులకు న్యాయం జరగడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతులకు సహకరించిన జిల్లా, మండల వ్యవసాయాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## యల్లమ్మ మృతి భాదాకరం

**మునగాల, అక్టోబర్ 28 ప్రభాతవార్త** కలకోవ గ్రామ సర్పంచ్ కొంపల్లి సుజాత అత్త యల్లమ్మ మృతి భాదాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఆమె చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా మండల కేంద్రంలోని టిఆర్ఎస్ నాయకులు నాగబాబు తండ్రి గురవయ్య ఇటీవల కాలంలో మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరిపంచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సుంకర అజయ్‌కుమార్, నల్లపాటి శ్రీనివాసరావు, కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, చింతకాయల ఉపేందర్, గన్నా భవాని నర్సింహారావు, యుగంధర్‌రెడ్డి, ఎల్‌పి రామయ్య, శ్రీను, నవీన్‌రెడ్డి, వీరయ్య, వీరభద్రం, లక్ష్మీనారాయణ, చిర్రా శ్రీనివాస్, తిరుపతయ్య, వీరయ్య టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

**నడిగూడెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త** స్థానిక ఎమ్మార్సీలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయులతో తొలిమెట్టు సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి డాక్టర్ వి. శరత్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదవడం, రాయడంలో సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. 1 నుండి 5వ తరగతి వరకు ఎంత మంది విద్యార్థులకు చదవడం, రాయడంలో నైపుణ్యాలు పెంపొందించుకున్నారో తెలియజేశారు. వారి స్థాయిని బట్టి విద్యార్థులను ముందుకు తీసుకెళ్లాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమంతో ఎంతో మంది విద్యార్థుల్లో చదవడం, రాయడంలో సామర్థ్యాలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్ రామానాయక్, నర్సింహరావు, సిఆర్‌పిలు రామారావు, గురుస్వామి, గోవర్ధన్, ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, భిక్షం, రమేష్, సతీష్, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**నాగారం అక్టోబర్ 28 ప్రభాతవార్త** నాగారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీపీ కూరం మణి వెంకన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం భరోసాగా మారిందని అన్నారు. పేద కుటుంబంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే లక్ష వెయ్యి నూట 16రూపాయలు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అందుతున్నాయని తల్లిదండ్రులు ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ కంట్లమయ్య, ఉప్పలయ్య కల్పన సర్పంచ్ గట్టు నరసింహారావు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి

**నడిగూడెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త** నవంబర్ 26, 27 తేదీలలో కోదాడలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు శుక్రవారం మండలంలో ప్రచారం చేపట్టారు. కరపత్రాలను విడుదల చేశారు. నవంబర్ 1న నడిగూడెం మండల కేంద్రంలో జరిగే మండల 6వ మహాసభను కూడా విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. పలు గ్రామాల్లో కార్మికులను కలిసి కరపత్రాలను విడుదల చేశారు. కార్మికులంతా సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అంగమ్మ, ఫాతిమూన్, జానీ, బేగం, రజిని, ఎల్లమ్మ, నాగమణి, స్వప్న, సైదమ్మ, బేగం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**పెద్దవూర, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని హాలియా పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా నాంపల్లి మండలంలోని పసునూరు గ్రామంలో గడగడప ప్రచారంలో పాల్గొని మాట్లాడు తూ మునుగోడు కాంగ్రెస్ హాయంలోనే అభివృద్ధి సాధించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. గడపగడపకు ప్రచారం పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకర్గ మండలాల నాయకులు, యువజన నాయకులు, ఎన్ఎస్‌యుఐ బృందం, సాగర్ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.



## పొదుపు సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

**పెన్ పహాడ్ పహాడ్ అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మహిళలు పొదుపు సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఎపియం అజయ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సేర్ఫ్ కార్యాలయంలో మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశా న్ని కోశాధికారి మచ్చ జ్యోతి అధ్యక్షతన నిర్వహించగా పాల్గొని మాట్లాడారు వచ్చేనెల మొదటి వారంలో ఐకెపి కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వ ఉత్తర్వు మేరకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండల సమైక్య అధ్యక్షురాలు పదవీకాలం పూర్తి కావడంతో నూతన కమిటీని నిబంధనల ప్రకారం పొదుపు సంఘాల లాభనష్టాల ప్రతిపాదికన ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం నూతన మండల మహిళ సమైక్య కమిటీని ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షురాలుగా గాజుల మల్కాపురం గ్రామానికి ఊట్కూరు మంజుల,ప్రధాన కార్యదర్శిగా చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన భానోత్ నాగమణి, కోశాధికారి లింగాల గ్రామానికి చెందిన ఏసురాజు ఉపేంద్ర, ఉపాధ్యక్షురాలుగా పెన్ పహాడ్ గ్రామానికి చెందిన సురుగు పద్మ, సంయుక్త కార్యదర్శిగా అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన మీసాల శ్రీదేవిని వీరితో పాటు మరో 6 గురు కార్యవర్గ సభ్యులుఎన్నికయ్యారు లింగాల,సింగారెడ్డి గ్రామాల సంఘా బంధాల అధ్యక్షురాళ్లు శాంతకుమారి,నాగమ్మ పాత విధానంతోనే చేతులెత్తి మెజార్టీ ప్రకారం ఎన్నుకోవాలని, డిమాండ్ చేయగా ఏపీఎం అజయ్ నాయక్ కలుగజేసుకుని పొదుపు వసూలులో లాభాల బాటలో నడిపే సంఘబంధం అధ్యక్షురాలిని సంఘాల అధ్యక్షు రాళ్ల సమక్షంలో ఎన్నుకోవడం జరుగిందని వారికి సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో సీసీ సైదులు, మాజీ మండల సమైక్య మాజీ అధ్యక్షురాలు నన్నెపంగా జ్యోతి,సిబ్బంది స్వరూప,శ్రీలత, వివిధ గ్రామాల వీఓలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ రైతులు సబ్సిడీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎఫ్‌పిఓ చైర్మన్ పులుగుజ్జ యాకయ్య**

**తుంగతుర్తి అక్టోబర్ 28 ప్రభాతవార్త** రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎఫ్ పి ఓ రైతులకు 40 శాతం సబ్సిడీపై అందిస్తున్న వ్యవసాయ పరికరాలను గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్ పి ఓ చైర్మన్ పులుగుజ్జ యాకయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో వెంపటి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుస్థిర వ్యవసాయం కోసం రైతులకు వ్యవసాయ పరికరాలైన గ్రాస్ కటింగ్ మిషన్ తో పాటు వివిధ పరికరాలను సబ్సిడీపై అందజేయడం తో పాటు రైతులకు కొడవలి మొదలుకొని వ్యవసాయానికి సంబంధించిన ట్రాక్టర్, డ్రం ఫీడర్, పిచికారి యంత్రాలు ,వరి కోత మిషన్, తదితర యంత్రాలను దరఖాస్తు చేసుకున్న వారికి అందజేస్తామని తెలిపారు.



## భీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

**నడిగూడెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త** మండలంలోని రత్నవరం గ్రామంలో 22 మంది కల్లుగీత కార్మికులకు జీఎన్‌సి విక్టరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తపాలా భీమా చేయించారు. రూ. 399 ఒక్కొక్కరికి అందజేసి భీమా సౌకర్యం చేయించినట్లు ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌గౌడ్ తెలిపారు. గీత కార్మికులకు భీమా సౌకర్యం తప్పకుండా ఉండాలన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ. 10 లక్షలు భీమా కింద ఆర్థిక సహాయం అందజేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జి నందిగామ రామారావు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీతారాములు, వెంకటేశ్వర్లు, శంకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ 2వ మహాసభను జయప్రదం చేయాలి

**తుంగతుర్తి అక్టోబర్ 28 ప్రభాతవార్త** నేడు మండల కేంద్రంలో ఏఐటియుసి తుంగతుర్తి నియోజకవర్గ 2వ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి తుంగతుర్తి నియోజక వర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్యామ్ సుందర్ కోట రామస్వామిలు అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్య అతిథిలుగా ఏఐటియుసి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు జిల్లా నాయకులు పాల్గొంటున్నారు అని అన్నారు.కార్మిక వర్గ సమస్యల్ని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక రంగ సమస్యల పై చర్చించడం జరుగుతదని తెలియజేశారు. కావున నియోజక వర్గానికి చెందిన కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యాదాద్రి లక్ష్మీనృసింహ స్వామి పాదాల సాక్షిగా బండి సంజయ్ ప్రమాణం





**యాదగిరిగుట్ట అక్టోబర్ 28 ప్రభాతవార్త** నలుగురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంతో బీజేపీపై వస్తున్న ఆరోపణలు తప్పని నిరూపిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాదాద్రిలోని లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద శుక్రవారం బహిరంగంగా ప్రమాణం చేశారు. ముందస్తుగానే బండి సంజయ్ తమపై వస్తున్న ఆరోపణలు తప్పని, సీఎం కేసీఆర్ తన లాగా ప్రమాణం చేసేందుకు యాదాద్రి రావాలనీ అన్నారు, స్వామి వారి కోనేరులో స్నానం చేసి తడి బట్టలతో గర్భాలయంలో లక్ష్మీనరసింహస్వామి వద్ద ప్రమాణం చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే కొనుగోలు వ్యవహారంలో తమకు గాని, తమ బీజేపీ నేతలకు గానీ ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. తమ ఇలవేల్పు అయినా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బీజేపీ నేతలకు ఎలాంటి సంబంధం లేదంటూ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ప్రతినిధులు బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికారు. యాదాద్రి ప్రధానాలయంలో ప్రమాణం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు విషయం కెసిఆర్ ఆడుతున్న పెద్ద డ్రామా అని ఆయన ఆధ్వర్యంలో పోలీసులు ప్లే చేసిన వీడియో ఆడియోలు సినిమా అట్టర్ ఫ్లాప్ కావడంతో ప్రజల ముందు దోషిగా మిగిలిపోయాడని అన్నారు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఆడిన సినిమా డ్రామాకు ఐటెం సాంగ్ జోడించినట్టుగా కొత్త కథలు అల్లినప్పటికీ కోర్టు ముందు నిజా నిజాలు తేలిపోయాయి అన్నారు. పూర్తి ఆధారాలు ఉండగా ముగ్గురిని అరెస్టు చేసిన సమయంలో అట్టి ఆధారాలు కోర్టులో ఎందుకు ఇవ్వలేకపోయారని మూడు రోజుల తప్పుడు సాక్షాలతో మరోసారి ప్రజలకు దిరికిపోయారని అన్నారు సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్ ఇతర మంత్రులు ఎమ్మెల్యేల తీరును తీవ్రంగా విమర్శిస్తున్నారని అయినవారిలో మార్పు రావడంలేదని అన్నారు. మొయినాబాద్ ఫామ్ హౌస్ సంఘటనలో ఉన్న ముగ్గురు వ్యక్తులకు బిజెపి పార్టీకి సంబంధం లేదని తెలిపారు. కేవలం ఫోటోలు ఉన్నంత మాత్రాన పార్టీకి సంబంధం ఉందనడం ఎంతవరకు సమంజసమని, టిఆర్ఎస్ పార్టీ నేతలతో సదరు వ్యక్తులకు వ్యాపార సంబంధాలే ఉన్నాయని తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం పట్టుకున్న డబ్బు ఎక్కడుందని, ఆ సమయంలో గన్ మెన్ లు ఎక్కడికి వెళ్లిపోయారని, ఎన్నికల ప్రచారాన్ని వదిలి హైదరాబాదులో నలుగురు ఎమ్మెల్యేలు రావడం ఏమిటని ప్రశ్నించారు. మునుగోడు డ్రామా హైదరాబాద్ కు అక్కడినుండి ఢిల్లీకి ముఖ్యమంత్రి కేసీఆర్ డ్రామాలు చేరుకున్నాయన్నారు. కోర్టులో హాజరు పరచాల్సిన ఆడియో టేపులు రెండు రోజుల తర్వాత బయటకు రావడంతో అవి ఫేక్ ఆడియో లని స్పష్టమైపోయిందన్నారు. మునుగోడులో గెలవలేక అడ్డదారులు తొక్కుతూ బిజెపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారని ఆయన విమర్శించారు .చిన్నచిన్న అంశాలకు వెంటనే మీడియా ముందుకు వచ్చే పోలీసులు ఇప్పటివరకు సరైన ఆధారాలు చూపకపోవడం అనుమానాన్ని రేకెత్తిస్తుందని చెప్పారు. అరెస్టు సమయంలో కోర్టుకు చూపాల్సిన ఆధారాలు రెండు రోజుల తర్వాత బయట పెట్టడం ఏమిటని ప్రశ్నించారు .ఫామ్ హౌస్, ప్రగతి భవన్ సీసీ ఫుటేజీలను ఢిల్లీకి బయలుదేరిన ముఖ్యమంత్రి అక్కడ బస చేసిన వివరాలను, ముఖ్యమంత్రి చాంబర్ లోని ల్యాండ్ ఫోన్ వివరాలను బయటపెట్టాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తన నిజాయితీ నిరూపించుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి కి వచ్చి తనలాగే ప్రమాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వద్ద తడి బట్టలతో పసుపు బియ్యం పైన చేసిన ప్రమాణంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం రాజకీయ జీవితం సమాధి అయినట్లేనన్నారు. పేదల రక్తం తాగుతూ అడ్డదారిలో సంపాదించిన డబ్బులతో మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలవాలని చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు తిప్పికొడతారని ఆరోపించారు. ఒకవేళ యాదాద్రి కి వచ్చేందుకు ముఖ్యమంత్రికి వీలుకాకపోతే హైదరాబాదులోనే లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధం కావాలని బండి సంజయ్ సవాల్ చేశారు. నెత్తిలో రూపాయి పెడితే అర్ధ రూపాయికి కూడా విలువ చేయని, వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాని నలుగురు ఎమ్మెల్యేలను వందల కోట్ల రూపాయలు పెట్టి కొంటున్నామని బిజెపిపై అబాండాలు వేయడం టిఆర్ఎస్ నేతల అవివేకానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి కి రాకపోవడంతో మరోసారి టిఆర్ఎస్ రాజకీయ కుట్రలు, తంత్రాలు బహిర్గతమయ్యాయని ఆరోపించారు.

## ప్రతి విద్యాసంస్థ రిజిస్టర్ చేసుకోవాలి

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**



ప్రతి విద్యాసంస్థ నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలని, కార్మికుల పిల్లలకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందచేస్తుందని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి శుక్రవారం ఆలేరులో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించేలా పాఠశాల, కళాశాల విద్యాసంస్థల యాజమాన్యం సహకరించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్‌షిప్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తరగతుల వారి గా వార్షిక ప్రోత్సాహం అందుతుం దన్నారు. కావలసిన ధృవపత్రాల ద్వారా సి.ఎస్.సి. సెంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## యాదవ యువజన సంఘం అధ్యక్షులుగా సత్య నారాయణ

**నల్లగొండ అర్బన్ అక్టోబర్ 28 (ప్రభాత వార్త)**



నల్లగొండ పట్టణ పరిధిలోని మర్రిగూడ గ్రామానికి చెందిన సుంకరబోయిన సత్యనారాయణ యాదవ్‌ను యాదవ యువజన సంఘం నల్లగొండ నియోజకవర్గం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. శుక్రవారం జిల్లా యాదవ సంఘ భవనం లో సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్ , యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు. కన్నెబోయిన సైదులు యాదవ్ లు పాల్గొని నియామక పత్రము అందజేశారు.ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా యాదవ సంఘం మాజీ అధ్యక్షులు. అల్లి వేణు యాదవ్ , జిల్లా గౌరవ సలహాదారులు. నారా బోయిన బిక్షం యాదవ్ , పట్టణ అధ్యక్షులు వల్లపు మల్లేష్ యాదవ్ , కదారి కోటి యాదవ్ , యాదవ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెట్టి పురుషోత్తం యాదవ్ , జెట్టి సైదులు యాదవ్ , బక్కతట్ల వెంకన్న యాదవ్ , యాదవ సంఘం నల్లగొండ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు సల్ల సైదులు యాదవ్ , బొడ్డు శివలింగం యాదవ్ . మరియు యాదవ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన సుంకరబోయిన సత్యనారాయణ యాదవ్ మాట్లాడు తూ. సంఘం అభివృద్ధికి పాటుపడతాననే నామీద నమ్మకంతో నన్ను నియమించిన, యాదవ సంఘం అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్ , యువజన సంఘం అధ్యక్షులు కన్నబోయిన సైదులు యాదవ్ కు, మరియు నా నియామకానికి సహకరించిన యాదవ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గురుకుల పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

**బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ డిమాండ్**

**నల్లగొండ అర్బన్ అక్టోబర్ 28 (ప్రభాత వార్త)**



నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కనగల్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను శుక్రవారం బీసీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. పాఠశాలలోని వంటశాల, స్నానాల గదులు, తరగతి గదులు, విశ్రాంతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ మాట్లాడుతూ పట్టణంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబా ఫూలే కనగల్ గురుకుల పాఠశాలలో స్నానాల గదులు మరుగుదొడ్లు మూత్రశాలలు అధ్వానంగా దుర్వాసనతో కంపు కొడుతున్నాయన్నారు. భోజనశాలకు ఆనుకుని ఉన్న మూత్రశాలలు మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడం వలన విద్యార్థులు అనారోగ్యాల భారిన పడే అవకాశం ఉందన్నారు. గతంలో పలుమార్లు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లినా తాను మాత్రం నామమాత్రంగా విధులు నిర్వహిస్తు కుర్చికే పరిమితమైనందున ఈ పరిస్థితి దాపురించిందన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. వెంటనే తాత్కాలిక స్పెషల్ ఆఫీసర్ ని విధుల నుంచి తొలగించి శాశ్వత స్పెషలాఫీసర్ ని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి ముక్కాముల శ్రీనివాస్ యాదవ్, మారోజు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ముదిరాజ్‌ల ఓట్లు అడిగే నైతిక హక్కు కోల్పోయారు

**టీఆర్ఎమ్మెస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షునిగా పుట్ట కోటయ్య ముదిరాజ్**

**నల్లగొండ అర్బన్ అక్టోబర్ 28( ప్రభాత వార్త)**



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం సమావేశం నల్గొండ కేంద్రంలోజరుగగా దక్షిణ తెలంగాణ అధ్యక్షులుగా పుట్టకోటయ్య ముదిరాజుని నియామకం చేస్తున్నట్లుగా టీఆర్ ఎమ్మెస్ రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రం లో నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనబోయిన రమణ ముదిరాజ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక ఓటు బ్యాంకు దాదాపు 50వేల ఓట్ల బ్యాంకు ముదిరాజు కులానికి ఉందని మొన్న మన్నెగూడ లో జరిగిన ముదిరాజ్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్ ముదిరాజ్ జాతిని తీవ్ర నిరాశకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ లు ఎంతో ఆసక్తిగా ఆశలు పెట్టుకొని కేటీఆర్ బీసీ-ఏ, ముదిరాజ్ కార్పొరేషన్, ఇతర నామినేట్ పోస్టులు స్తామని లేదా కనీసం పరిశీలిస్తామని మాట మాత్రం కూడా చెప్పకపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యావత్ ముదిరాజ్ లను ఎంతో బాధించిందని కేవలం ముదిరాజుల ఓట్లడానికి ఏర్పాటు చేసిన సభగా కనిపించిందని, ముదిరాజుల చిరకాలవాంఛైన బీసీ ఏ గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం వలన కేటీఆర్ ముదిరాజుల ఓట్లు అడిగే నైతిక హక్కు కోల్పోయారని ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం ముదిరాజ్‌లు ఓటు వేసే సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటా రన్నారు, ఇట్టి కార్యక్రమంలో దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు పుట్ట కోటయ్య ముదిరాజ్, రాష్ట్ర కోశాధికారి సింగారం మల్లయ్య ముదిరాజ్, జిల్లా యువత అధ్యక్షుడు కుంభం సూర్య ముదిరాజ్, జిల్లా యువత కార్యవర్గ సభ్యులు బొమ్మకటి లింగస్వామి, దిలీప్, దొటి గంగరాజు, అరుణ్,దొటి రామరాజు, బాలాజీ,సోము చరణ్, కార్తిక్, దొటి తులసి, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు మహిళ ఓటర్లు అంతా కాంగ్రెస్ వైపే

**ఆలేరు టౌన్ ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా మహిళ ఓటర్లు అంతా హస్తం గుర్తుకే అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలంలో రేపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు మధ్యతరగతి కుటుంబాలను నడ్డి విరుస్తున్నాయని దుయ్యబట్టారు. మునుగోడు లో టిఆర్ఎస్ బిజెపిలు మద్యంనికి ప్రలోభానికి చేసి ఓటర్లను మద్యానికి బానిసలుగా తయారు చేస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే, నిదర్శనమని అందుకే అయన కూతురు కు వైపే వున్నారని, ఓటర్‌లు అంతా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని, హస్తం గుర్తుకు ఓటు వేసి పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని దిమా వ్యక్తం చేశారు.

## మునుగోడు ఓటరా మేలుకో...పాటల సీడి ఆవిష్కరణ

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**



మునుగోడు ఎన్నికల్లో నిజాయి తీ పరులనే ఎన్నుకోవాలని పిలుపు. ఓటరా మేలుకో పాటల సీడీని శుక్రవారం ఆలేరు లోని రహదారి బంగ్లాలో సీనియర్ జర్నలిస్టు లు ఎర్ర జాన్సన్ ,మొహమ్మ ద్ ఖుర్షీద్ పాషా లు ఆవిష్కరించారు. కవి, రచయి త, గాయకుడు భైరపాక స్వా మి రచించి, పాడగా, నిర్మాత గొల్లూరి ప్రభాకర్, నృత్య దర్శకుడు సంగీ వేణు నేతృత్వంలో ఈ పాటను అద్భుతంగా చిత్రీకరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాట మునుగోడు ఓటరును చైతన్య పరిచే విధంగా ఉందన్నారు. డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీ పరులను, ప్రజా సేవ చేసే వారిని ప్రజలు ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర దేవదానం, భైరపాక ఆనంద్ కుమార్, సింగం అనిల్ కుమార్, సంగి స్వామి, గ్యాదపాక మల్లేష్, ముద్దేపాక శ్రీను, బండ జహంగీర్, సంపత్, శ్రావణ్, బోగారం మురళి, రవి ప్రకాష్ ముక్క తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభను జయప్రదం చేయండి

**భువనగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**




ఎస్ఎఫ్ఐ 17వ భారత మహాసభను డిసెంబర్ 13 నుండి 16 వరకు తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీలోని రవీంద్రనాద్ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించబడుతాయని వాటిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రు అనిల్, వనం రాజులు పేర్కొన్నారు. స్థానిక సందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల సెంట్రల్ యూనివర్సిటీలనుండి 1500 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. దేశంలో 50లక్షల సభ్యత్వం కలిగి అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియాంబర్స్‌మెంట్‌కు 32వేల కోట్లు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాయక కార్యదర్శులు సందెల రాజేశ్, చింతల శివ, కాసుల నరేశ్, లౌడ్య రాజు, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనర్సింహ్మ కళాశాలలో విద్యార్థులకు స్కిల్ నాలెడ్జ్‌పై అవగాహన

**భువనగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**



స్థానిక లక్ష్మీనర్సింహ్మస్వామి కళాశాలలో టాస్క్ తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సంస్థ శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ఈ సంస్థ ద్వారా అనేకమంది విద్యార్థులు నైపుణ్యం పొంది గొప్పగొప్ప సంస్థలలో ఉన్నత ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద విద్యార్థులు ఇందులో జాయిన అయ్యి తెలంగాణ రూపొందడంలో భాగస్వాములు కావాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ చదువుతూనే గొప్ప జీతం వచ్చే జీవితాన్ని పొందాలని, అందుకుగాను అలాంటి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌క్లస్టర్ మేనేజర్ సుధీర్, కో-ఆర్డినేటర్ కనక బాలరాజు, పి.బాల్‌రెడ్డి, కిష్టయ్య, సుధ, ఆర్.సిద్దిరాములు, ఎన్.సత్యనారాయణ, వి.పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**మోత్కూర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**



టిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా శుక్రవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బయ్యని చంద్రశేఖర్ మాట్లాడుతూ మునుగోడులో బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలుస్తున్నాడని తేల్చి చెప్పడంతో కెసిఆర్‌కు మతిభ్రమించి బిజెపిని ఎలాగైనా బధనాం చేయాలనే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే కొనుగోలు విషయంలో టిఆర్ఎస్ వక్రమార్గంతో బురదజల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షులు బయ్యని రాజు, సజ్జన మనోహర్, మరాఠి అంజయ్య, కొంగరి మల్లేశ్, మామిడాల యాకేశ్, కొప్పుల మధు, వంగాల శ్రీను, కాలం విజయ్‌రెడ్డి, నోముల వెంకన్న, బిరుదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం పాట

**దేవరకొండ అక్టోబర్ 28 ప్రభాతవార్త**



పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం నిర్వహించిన వాహనాల వేలం పాటలో రూ. 7,13,428 ఆదాయం వచ్చినట్లు నల్లగొండ ఎక్సైజ్ శాఖ అధికారులు, దేవరకొండ ఎక్సైజ్ శాఖ పోలీసులు తెలిపారు, మొత్తం 21 వాహనాలను వేలంపాట నిర్వహించగా 20 వాహనాలను పలువురు వేలంపాటలో దక్కించుకున్నట్లు వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎక్స్చేంజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## బిసి పొలిటికల్ జేఏసీ యువజన విభాగం అధ్యక్షులుగా సతీష్ గౌడ్

**దేవరకొండ అక్టోబర్ 28 ప్రభాతవార్త**



దేవరకొండ నల్లగొండ జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం అధ్యక్షులుగా దేవరకొండ మండలం కొమ్మే పల్లి గ్రామానికి చెందిన చింతపల్లి సతీష్ గౌడ్ నియమితుల య్యారు, శుక్రవారం మునుగోడు నియోజకవర్గం లో జరిగిన ఆ సంఘం సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ నియామక పత్రం అందజేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు, నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన రాచాల యుగంధర్ గౌడ్ కు సతీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు, అన్ని వర్గాలను కలుపుకొని బీసీ పొలిటికల్ జేఏసీ ని బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు,

## నూతన జాతీయ కన్వీనింగ్ కమిటీ కో కన్వీనర్‌గా వంగూరి వెంకటేశ్వర్లు

**దేవరకొండ అక్టోబర్ 28 ప్రభాతవార్త**



దేవరకొండ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) నూతన జాతీయ కన్వీనింగ్ కమిటీ కో కన్వీనర్‌గా వంగూరి వెంకటేశ్వర్లు నూతనంగా ఎన్నికయ్యారు, ఈనెల 19, 20 ,21 తేదీల్లో హన్మకొండలో జరిగిన జాతీయ సెమినార్ లో ఎన్నుకున్నట్లు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ఆయన తెలిపారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన జాతీయ విద్య విధానం రద్దుచేసి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు, హిందీ భాషను దేశం మొత్తం అమలు చేస్తాం అనడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు, తనపై నమ్మకం తో నూతన జాతీయ కన్వీనింగ్ కమిటీ కో కన్వీనర్ గా నియమించినందుకు మధనీ తిరుపతి, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి,. మోర్తల చందర్ రావు, వెంకట్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు,

## మునుగోడులో కాంగ్రెస్‌దే గెలుపు

**చిట్యాల, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డితో కలిసి చిట్యాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. టిఆర్ఎస్, బిజెపి పార్టీలు మునుగోడు ప్రజలను మభ్యపెట్టి మందు, డబ్బులను ఎంత పంచినా మునుగోడులో గెలిచేది మాత్రం కాంగ్రెస్ పార్టీయేనని ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో చేగూరి మహేష్, బోడ అశోక్, జిట్ట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

**చిట్యాల, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రావిగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్ శేపూరి రవీందర్ బూత్ ఇంచార్జిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలను ఓట్లు అడిగారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పల్లపు బుద్దుడు, బూత్ కమిటీ అధ్యక్షుడు గుర్రం సత్యనారాయణ, వెంకన్న, నరసింహ, వెంకటేష్, మల్లేష్, ఇమ్మడి విజయ్, రావుల వెంకన్న. ప్రదీప్, కోరబోయిన లింగస్వామి, గంజి తులసీదాస్, నరసింహ, నాగరాజు, మల్లేష్, జగన్, వెంకట్, రాము, పాలకూరి లింగస్వామి, సందీప్, ఈదుల ప్రవీణ్, శేపూరి శ్రీను, ఉయ్యాల లింగస్వామి, శ్రావణ్, జగదీష్, మధు, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లను చంపుతున్నారని ఫిర్యాధు

**చిట్యాల, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పెంచుకుంటున్న నాటు కోళ్లను గుర్తు తెలియని వ్యక్తులు విషం ఇచ్చి చంపుతున్నారని శుక్రవారం భాదితుడు చిట్యాల పోలీసులకు ఫిర్యాధు చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుంటోజు కృష్ణయ్య తన ఇంటి వద్ద ఇటీవల కాలంలో నాటుకోళ్లను పెంచుతున్నాడు. ఈ క్రమంలో ఆ కోళ్లు వీధుల్లో తిరుగుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు వాటికి విష ఆహార పదార్థాలు ఇచ్చి చంపేస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు సుమారు 30 కోళ్ల వరకు చనిపోయినట్లు భాదితుడు తలెపారు. ఈ మేరకు శుక్రవారం చిట్యాల పోలీసులకు భాదితుడు కృష్ణయ్య ఫిర్యాధు చేశాడు.

## బండి సంజయ్‌కు స్వాగతం తెలిపిన పివి

**భువనగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**



యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామిని దర్శించుకోవడానికి వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యాంసుందర్‌రావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పివి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మతిభ్రమించి కుట్రలు చేస్తున్నారని టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బిజెపికి ఎటువంటి సంబంధం లేదని కేవలం రాజకీయ లబ్ది కోసమే కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. స్వాగతం పలికిన వారిలో చందా మహేందర్‌గుప్తా, పాదరాజు ఉమాశంకర్‌రావు, మాయ దశరథ, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, లెంకలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్బ జలాలను క్రమపద్దతిలో వినియోగించుకోవాలి



**భువనగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**ప్రకృతి ప్రసాదించిన భూగర్భజలాలను ప్రతి ఒక్కరూ నిబద్దత, క్రమ పద్దతిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వాల్టా చట్టం అమలు ద్వారా పొందిన ప్రయోజనాలను అధ్యయనం చేయడానికి నలుగురు సభ్యులు గల తమిళనాడు రాష్ట్రానికి చెందిన భూగర్భజల అధికారుల బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిషన్ కాకతీయ కార్యక్రమంలో చేపట్టిన చెరువుల పూడికతీత, చెరువుల పునరుద్దరణ, కొన్ని లక్షల మొక్కలు నాటిన హరితహారంలో జిల్లాలో పేరుపొందిన పచ్చదనంతోపాటు పర్యావరణ సమతుల్యత మొదలైన వాటి గురించి వివరించారు. వాల్టా చట్టం అమలులో భాగంగా చేపట్టిన వివిధ వాననీటి సంరక్షణ కార్యక్రమాల వలన జిల్లాలో వర్షం నీటి ద్వారా 28శాతం భూమిలోకి రీచార్జి అవ్వగా, వివిధ సంరక్షణ విధానాల ద్వారి 29 శాతం రీచార్జి అయినట్లుగా భూగర్బ జలాల అంచనా కమిటీ తెలియజేస్తుందన్నారు. 2022 భూగర్బజలాల వినియోగం 49శాతం వరకు తగ్గినట్లుగా నివేదిక తెలియజేస్తుందన్నారు. భూగర్బజలాలతో వ్యాపారం చేస్తున్న వ్యాపార సంస్థలు తగిన అనుమతులు ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిందిగా సూచించారు. అనుమతులు లేకుండా భూగర్బ జలాలతో వ్యాపారం చేస్తున్న సంస్థలు అన్నింటిని చట్ట వ్యతిరేక వ్యాపార సంస్థలుగా పరిగణించబడుతాయని అన్నారు. కొత్త బోర్లు త్రవ్వుకొనుటకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేయవలసిందిగా సూచించారు. వాల్టా చట్టం అధ్యయనం కోసం వచ్చిన బృందంలో సీనియర్ అధికారులు బాలమురుగన్, శివరామకృష్ణన్, కమలాకన్నన్, కార్తిక్‌లతోపాటు భూగర్బజలశాల డిప్యూటీ డైరెక్టర్ జ్యోతికుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మోటాకొండూర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దిలావర్‌పూర్, ఇక్కుర్తి, చామాపూర్, కదిరేణిగూడెం, కాటపల్లి గ్రామాలలో శుక్రవారం ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిడిఓ వీరస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సత్యనారాయణ, సిసి మల్లేశ్, మహిళాసంఘం అధ్యక్షురాలు సీస జానమ్మ, సభ్యులు విజయలక్ష్మి, శ్రీలత, జ్యోతి, బిక్షమ్మ, కల్పన, రైతులు రఘుపతిరెడ్డి, సీస బాలరాజు, సత్యనారాయణ, రమేశ్, నర్సింహులు, వివిధ గ్రామాలలోని వివికెలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



వానాకాలం -2022 సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను షెడ్యూల్ ప్రకారం శుక్రవారం ఉదయం నార్కట్‌పల్లి మండలంలో ప్రారంభించారు. మండలంలోని నెమ్మాని గ్రామంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బుర్రి సుజాత, కొండపాకగూడెం గ్రామంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బోయిన సరస్వతి, ఇతర కేంద్రాలలో ఆయా గ్రామ సంఘ బంధాల అధ్యక్షులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులకు అన్ని వసతులను కల్పిస్తామని అన్నారు. కార్యక్రమాలలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు కొమ్మనబోయిన మల్లేష్, సత్తిరెడ్డి, నాయకులు సైదులు, ప్రభుత్వ అధికారులు, రైతులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు ఆర్‌టిసి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



పేద మధ్యతరగతి ప్రజల నమ్మకమైన రవాణా మాధ్యమం ఆర్‌టిసి అని ఆ సంస్థ నార్కట్‌పల్లి డిపో మేనేజర్ నాగశ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో ప్రజలవద్దకు ఆర్‌టిసి కార్యక్రమంలో భాగంగా ప్రయాణీకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆర్‌టిసి సంస్థ ద్వారా ప్రజలకు కల్పిస్తున్న రాయితీలను తెలియజేశారు. ఆర్‌టిసిని ప్రజలు ఎల్లవేళలా ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్లు యాసిన్ అలీ, చారి, శ్రీనివాస్, పరమేశం, సుధాకర్, సాయి, కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేదం అమలు చేయాలి



**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేదం ఆజ్ఞలు ఖచ్చితంగా అమలు చేయాలని కోరుతూ శుక్రవారం జనవిజ్ఞానవేదిక మిర్యాలగూడ డివిజన్ కమిటి ప్రతినిధులు కమిషనర్ రవీంద్రసాగర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాసచారి, అమరయ్యలు మాట్లాడుతూ జిఓ 40 ప్రకారం 50 మైక్రాన్ల కంటే తక్కువ మందంగల సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్, కప్స్, గ్లాసులు, విస్తర్లు, అలంకరణ సామాగ్రి, జెండాలు, ఇయర్ బర్ట్స్, టూత్ పిక్స్, చెంచాలు బ్యాగ్స్ అన్నింటిపై నిషేదం ఉందన్నారు. ప్రజారోగ్యం పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో నిషేదం అమలు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31వ తేదీ నుండి నవంబర్ 13 వరకు గ్రామ గ్రామాన చట్టాలపై అవగాహన

**నల్లగొండ టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవ సహాయకులకు అవగాహన కార్యక్రమం, పునశ్చరణ తరగతులు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం నమోదైన పారా లీగల్ వాలంటీర్లు అనేవారు న్యాయ వ్యవస్థకు ప్రజల మధ్య వారధి వంటి వారని, న్యాయ సంబంధ విషయాలపై వచ్చే మార్పులపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ ఉండాలని, వారికి తగిన సూచనలు, సలహాలు పరిధి మేరకు ఇస్తూ చైతన్యపర్చాలని చెప్పారు. ఇందులో నల్లగొండ, నకిరేకల్, దేవరకొండ, మిర్యాలగూడ, నిడమనూర్‌కు చెందిన 60మంది పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పేటెంట్ హక్కులపై విస్తృత ఉపన్యాసం

**నల్లగొండ టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల నల్లగొండ రసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో పేటెంట్ హక్కులపై విస్తృతోపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.దాసరి అయోధ్య పేటెంట్లు, డిజైన్ల ఎగ్జామినర్, పేటెంట్ ఆఫీసు, చెన్నై రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. సమావేశ చైర్మన్ గా శ్రీఎస్‌డి మునీర్, వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. శ్రీ వెంపటి శ్రీనివాస్ అకాడమిక్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ డిగ్రీస్థాయి విద్యార్థులకి పేటెంట్ల పట్ల అవగాహన చాలా అవసరం అన్నారు. రిసోర్స్ పర్సన్ అయిన డాక్టర్ దాసరి అయోధ్య పేటెంట్లు ఏడు రకాలుగా ఉంటాయని వాటిని ఎలా ఫైల్ చేయాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.పి.బాలస్వామి, శ్రీకె.నాగిరెడ్డి, శ్రీ చింతామత్తయ్య, వై యాదగిరిరావు, ఆర్ చంద్రశేఖర్, డాక్టర్ బొలిశెట్టి వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, కిషన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ పవర్ బాక్స్, లైన్‌లాస్ నివారణ



**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

ఎలక్ట్రికల్ పవర్ బాక్స్ సిస్టం అమలు చేయడంతో ఎల్‌టి లైన్ లాస్ నివారించి ప్రమాదాలు అరికట్టవచ్చని దామరచర్ల మండలం వీర్లపాలెం లైన్‌మెన్ గుంటూరు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎలక్ట్రికల్ పవర్ బాక్స్ నమూనా ప్రదర్శించి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలు ఎల్‌టి లైన్ నిర్వహణకు ఏటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తాయని, నమూనా ప్రకారం ఒక్కో కనెక్షన్‌కు రూ.17వేలు ఖర్చు చేస్తే 25 ఏండ్ల వరకు తిరిగి ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ తక్కువ ధరకు అందించేలా తయారు చేసిన ప్రాజెక్టుకు పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేశానని శ్రీనివాస్ తెలిపారు.

# ప్రతి 100 ఓట్లకి ఒక ఇన్చార్జి



**సూర్యాపేట అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా ఈరోజు సూర్యాపేట జిల్లా తెరాస నాయకులు రామగిరి నగేష్ ఆధ్వర్యంలో 9వార్డులో ప్రతి(100) ఓట్లకి ఒక ఇన్చార్జిని నియమించిన సందర్భంగా వార్డులో ప్రచారంలో భాగంగా మునుగోడు తెరాసఓం అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారినిభారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లింగమంతుల స్వామి గుట్ట డైరెక్టర్ నల్లబోతు నాగరాజు, మడిపడిగా అరవింద్, చెరుకుపల్లి సతీష్, పాల్వాయి ప్రభాకర్, యాదగిరి, మునుగోడు స్థానిక తెరాస నాయకులు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**వేములపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి నకిరేకంటి క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలంలోని సల్కునూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అరకొర ధరకు దళారీలకు విక్రయించి మోసపోకుండా అందుబాటులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న గరిష్ట మద్దతు ధర క్వింటాళ్లకు రూ.2060 పొందాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే సమయంలో తమ పట్టదారు పాస్‌పుస్తకం, బ్యాంక్ అకౌంట్ పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చినట్లయితే సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపిటిసి గద్దం రాములమ్మవెంకన్నయాదవ్, సహకార సంఘం డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న వేప చెట్లను సంరక్షించాలి



**మాడ్గులపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్య కారణంగా ఎండిపోతున్న వేపచెట్లను సంరక్షించాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వంపై ఉందని వేములపల్లి మాడ్గులపల్లి సిపిఎం మండల కార్యదర్శులు పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల, వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామపంచాయతీలలో వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా ఎండిపోతున్న వేపచెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేప చెట్టును దేవతగా పూజిస్తారని వేపచెట్టు ప్రకృతి కల్పించిన వరప్రదాయిని అని అలాంటి వేపచెట్టు ఉన్నటుండి ఆకులువాడిపోయి ఎండిపోవడం జరుగుతుందన్నారు. వైరస్ కారణంగా లేక వాతవరణ పరిస్థితులు అర్థం కాని పరిస్థితిలో ప్రజలు అయోమయంలో పడుతున్నారన్నారు. ప్రభుత్వం వృక్షశాస్త్రం శాస్త్రవేత్తలు పర్యావరణ ప్రేమికులు వేపచెట్టు ఎండిపోవడానికి కారణాలు తెలుసుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాణవాయువను అందించే వేపచెట్లను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసాని లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెముడాల బిక్షం, బొప్పని జానయ్య, మంగ కృష్ణయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రజాభిప్రాయ సేకరణ

**-300మందికి ఉపాధి పరిశ్రమ : ఎండి కలిదిండి గౌతమ్**




**మఠంపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని నాగార్జునసిమెంట్ పరిశ్రమ ఉత్పత్తిని పెంచేందుకు పరిశ్రమ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో మైనింగ్ భూముల లీజుకు సంబంధించి జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు అధ్యక్షతన మైనింగ్ ప్రదేశంలో ప్రజాభిప్రాయ సేకరణకు శుక్రవారం నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న 54మంది అభిప్రాయాలను వెల్లడించారు. ఒక్కరూ మినహా మిగిలిన వారంతా పరిశ్రమకు అనుకూలంగా మాట్లాడారు. ప్రస్తుతం ఒక మిలియన్ టన్ను ఉత్పత్తి సామర్థ్యం నుండి మూడు మిలియన్ టన్నుల సామర్థ్యానికి పెంచేందుకు సర్వేనెంబర్ 63, 170లలో 322 ఎకరాల్లో సున్నపురాయి తీసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిందని పరిశ్రమ అధికారులు తెలిపారు. మాట్లాడిన వ్యక్తుల్లో ఎక్కువ మంది గ్రామాల్లో మౌళిక సదుపాయాలతో పాటు స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, గ్రామాల్లో మినరల్‌వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పరిశ్రమ ఎండి కలిదిండి గౌతమ్ మాట్లాడుతూ పరిశ్రమ నెలకొల్పి 40 ఏళ్లు గడుస్తుందని, పరిశ్రమ ద్వారా మూడు వేల మందికి ఉపాధి కల్పిస్తున్నామని, పరిశ్రమ పరిధిలోని గ్రామాల్లో విద్య, వైద్యం మౌళిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నారు. విద్య కోసం ప్రతి ఏడాది నాలుగు కోట్లు ఖర్చు చేస్తున్నామని, 900మంది విద్యార్థులకు విద్యనందిస్తున్నామని, 30మందికిపైగా వైద్య సేవలందిస్తున్నామని ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరించి పరిశ్రమ పరిధిలోని గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అనంతరం పర్యావరణ ఇఇ సురేష్ మాట్లాడుతూ వక్తలు మాట్లాడిన అభిప్రాయాలు వీడియో రికార్డ్ చేయడం జరిగిందని, మినిట్స్ రూపంలో కేంద్ర పర్యావరణశాఖకు అందజేస్తామని, 54మంది మాట్లాడగా 45మంది రాతపూర్వకంగా తమ అభిప్రాయాలు తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటొరెడ్డి, డిఎస్‌పి వెంకటేశ్వర్‌రెడ్డి, పరిశ్రమ అధికారులు రాజా, ఎస్.చక్రధర్, జానకిరామ్‌రెడ్డి, దస్తగిరిరెడ్డి, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐ రవి, వివిధ గ్రామాలా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాస్మా అధ్యక్షునికి సన్మానం

**భువనగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని అనాజిపురం గ్రామంలోగల దివ్యబాల స్కూల్‌లో శుక్రవారం ట్రాస్మా నూతన మండల అధ్యక్షునిగా కాటా చిన్నప్పని స్కూల్ ఫౌండర్ పాదరాజులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజులలో ఇంకా ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మటరి ప్రేమసాయి, నరేశ్, ప్రభాకర్, హరికృష్ణ, కుమారస్వామి, జ్యోతి, మౌక్షా శౌరిలో, రమేశ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కి ఘనసన్మానం

**వలిగొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుపై బిజెపిపై చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టడానికి యాదాద్రి లక్ష్మీనర్సింహ్మా స్వామిని దర్శించుకోవ డానికి వస్తున్న సందర్భంగా మండలంలోని సంఘం గ్రామం వద్ద బిజెపి రాష్ట్ర నాయకులు జిట్ట బాలక్రిష్ణారెడ్డి, రాణిరుద్రమాదేవిలు ఆయనకు పూలమాలలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కందుల తానుష, కీసర మల్లారెడ్డి, మంద నర్సింహ్మా, వందారి జంగయ్య, రంగాపురం నర్సింహ్మా, జంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో రైతుల ఆర్థిక పరిపుష్టి

**వలిగొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**



రైతులు వరిసాగుకు బదులు ఆయిల్‌ఫామ్ సాగుచేసినట్లయితే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వేములకొండ గ్రామంలో రైతు కేసిరెడ్డి వెంకట్‌రెడ్డి 40 ఎకరాలలో సాగుచేసిన ఫామాయిల్ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ఫామాయిల్ సాగు చేసుకొని తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సామ రామిరెడ్డి, అంబటి మోహన్, గాలిగల్ల లింగయ్య, రామనర్సయ్య, గాజుల మల్లేశం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతు సంఘం అధ్యక్షులు బొక్క బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలక కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధళారుల చేతిలో మోసపోకుండా పిఏసిఎస్, ఐకెపి మార్కెట్లలో ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గొనంగారి క్రిష్ణారెడ్డి, ఇబ్రహీంపట్నం అంజయ్య, కల్కెం బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, ఎం.నర్సింహ్మా, కేసారం కొండల్‌రెడ్డి, ఆర్.ప్రభాకర్, గోరుకంటి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని కలిసిన పోచంపల్లి చేనేత నాయకులు

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**



మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రకు చేరుకున్న రాహుల్‌గాంధీ జోడోయాత్రలో పోచంపల్లికి చెందిన చేనేత నాయకులు శుక్రవారం రాహుల్‌గాంధీని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. జిల్లా డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం ఆధ్వర్యంలో చేనేత సహకారం సంఘం మాజీ అధ్యక్షులు భారత వాసుదేవ్, డై అండ్ డై ప్రధాన కార్యదర్శి భారత లవకుమార్, మెరుగు శశికళ కలిసి చేనేతపై పూర్తిస్థాయిలో జిఎస్టీ ఎత్తివేయాలని, నూలుపై కేంద్రం అందించే 10 శాతం సబ్సిడీ, రాష్ట్ర ప్రభుత్వం అందించే 40 శాతం సబ్సిడీ నెల నెలా అందించాలన్నారు. చేనేత కార్మికులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు. చేనేత బోర్డును ఏర్పాటుచేసి నిలువ ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.

## సేవా దృక్పథంతో వైద్య సేవలందించడం అభినందనీయం

**-మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లోని అపోలో హాస్పిటల్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడం హర్షనీయమని, పేదల పట్ల అసుపత్రుల నిర్వాహకులు సేవా దృక్పథంతో సేవలు అందించాలన్నారు. అపోలో వైద్యులు బాలనర్సింహ, విజయేందర్‌లు స్థానికులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐల వెంకన్న, పాండు, అపోలో అడ్మినిస్ట్రేటర్ గోపికృష్ణ, మేనేజర్ ప్రమోద్, అవంచ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పడే వరకు ఉద్యమిస్తాం: వెంకటేశ్వర్లుముదిరాజ్

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మిర్యాలగూడను జిల్లా కేంద్రంగా చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లుముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు అవశ్యకత, చేయాల్సిన ఉద్యమాల విషయమై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, కెఎల్‌ఎన్ డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు నినాదాలు చేశారు. మిర్యాలగూడ జిల్లా అయితే నిరుద్యోగులందరికి ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, లోకేష్, పవన్, సిద్ధూ, సుధా, అదిలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# స్వాములతో దొంగ పనులు చేయిస్తారా..

## దమ్ముంటే మోడీ వచ్చి ప్రమాణం చేయాలి..

**- బీజేపీకి సవాల్ విసిరిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి**

**గుట్టలో బండి సంజయ్ రఘునందన్ రావు దిష్టిబొమ్మల దగ్ధం..**

**యాదగిరిగుట్ట అక్టోబర్ 28 ప్రభాతవార్త**



స్వాములతో దొంగ పనులు చేయించి ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన బిజెపి నాయకులు యాదాద్రి దేవస్థానానికి వచ్చి ప్రమాణం చేస్తాననడం సిగ్గుచేటని అన్నారు. సరైనది కాదని యాదాద్రికి వచ్చి ఆలయ పవిత్రతకు భంగం కలిగించొద్దని అన్నారు. దమ్ముంటే ప్రధాని నరేంద్ర మోడీ యాదాద్రి కి వచ్చి ప్రమాణం చేయాలని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.



యాదగిరిగుట్టలో టిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఆధ్వర్యంలో బండి సంజయ్, రఘునందన్ రావు దిష్టిబొమ్మల శవయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేసి గో బ్యాక్ బండి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దమ్ముంటే నరేంద్ర మోడీ యాదాద్రి కి వచ్చి ప్రమాణం చేసి నిరూపించాలని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ అధికారులకు రావాలని బిజెపి చూస్తుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర, కర్ణాటకలో ఎమ్మెల్యేలు కొనుగోలు చేసింది వాస్తవం కాదని యాదాద్రి పాదాల వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్ర వెంకటయ్య యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా దేవేందర్ గౌడ్ జెడ్పిటిసి అనురాధ రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్ తదితరులున్నారు నల్లజెండాలు పట్టుకొని యాదగిరిగుట్ట ప్రధాన వీధులలో దిష్టిబొమ్మలతో అంతకుముందు భారీ ప్రదర్శన నిర్వహించారు బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.